Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 01-10-2025 సంపుటి : 1 సంచిక :108 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

ESHAGNA

ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును

RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

విలేకరులు కావలెను

గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

# భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రం



సీఎం నారా చంద్రబాబు నాయుడు

భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే, తాము స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశామని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే దీని లక్ష్యమన్నారు. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలని, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని

2లో

- 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' బదులు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం
- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- 'స్వర్ణాంధ్ర 2047' విజన్ లక్ష్యం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ
- 2026 నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ప్రారంభం
- పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిలో 160 గిగావాట్ల లక్ష్యం
- తీర ప్రాంతంలో పోర్టులు, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌బీ అమెరికా తర్వాత ఇదే అతిపెద్ద కేంద్రం
- పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి ట్రాక్ రికార్డు

# పెట్టుబడులు పెట్టండి

- దక్షిణ కొరియా కంపెనీలకు మంత్రులు నారాయణ, జనార్ధన్ రెడ్డి ఆహ్వానం
- సియోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన
- చంద్రబాబు ఆధ్వర్యంలో ఏపీ పారిశ్రామికవేత్తలకు గమ్యస్థానం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని వెల్లడి
- కియా, లొట్టే గ్రూప్ ప్రతినిధులతో ప్రత్యేక భేటీ
- నవంబర్‌లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని కోరిక

2లో



# ఆంధ్రప్రదేశ్‌కు పూర్వోదయ నిధులివ్వండి

- కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి
- వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి నిధులే కీలకం
- ఢిల్లీలో నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ
- పూర్వోదయ పథకంలో ఏపీని ఎంపిక చేసిన నేపథ్యంలో విజ్ఞప్తి
- రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ ఉత్పత్తులు



- కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ ప్రోత్సాహానికి ప్రణాళికలు
- ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం కోరిక
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తోనూ భేటీ పోలవరం పనుల పురోగతిని వివరించిన చంద్రబాబు

2లో

# అయ్యప్ప భక్తులకు శుభవార్త

- శబరిమల ప్రసాదాలు ఆన్‌లైన్‌లో బుకింగ్
- త్వరలో ప్రారంభం కానున్న ఆన్‌లైన్ సదుపాయం
- ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు నిర్ణయం
- మండల దీక్ష సమయంలో నేరుగా వెళ్లలేని వారికి ఉపశమనం
- నూతన కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ ద్వారా అమలు
- శబరిమలతో పాటు 1252 ఆలయాల ప్రసాదాలు కూడా బుక్ చేసుకోవచ్చు



శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త. ఆన్‌లైన్ ద్వారా ప్రసాదాలు బుక్ చేసుకునే సౌకర్యం అతి త్వరలో ప్రారంభం కానుంది. శబరిమల వంటి ప్రసిద్ధ దేవాలయం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా కార్తీక మాసం, మండల దీక్ష సమయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే, శబరిమల ఆలయానికి నేరుగా వెళ్లలేని భక్తుల కోసం ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు శుభవార్త చెప్పింది. త్వరలో ఆన్‌లైన్‌లో ప్రసాదం బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. భక్తులు తమ ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా స్వామివారి ప్రసాదాలు బుక్ చేసుకునే సదుపాయాన్ని మరో నెలలో ప్రారంభించనుంది. ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు నూతనంగా కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ ద్వారా దీనిని అందుబాటులోకి తెస్తోంది. ఈ కొత్త సదుపాయంతో శబరిమల ఆలయంతో పాటు, ట్రావెన్కోర్ దేవస్వం పరిధిలోని 1252 ఆలయాల ప్రసాదాలు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ముఖ్యంగా శబరిమల వంటి రద్దీగా ఉండే ఆలయాలకు నేరుగా వెళ్లలేని భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు తెలిపారు.

# లక్ష నోట్ పుస్తకాలు విరాళం

- విద్యార్థి మిత్ర కిట్‌కు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ చేయూత
- రూ.40 లక్షల విలువైన నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేత
- పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రయోజనం
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



2లో

# బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు

- వైసీపి వ్యవహార శైలి నేతి బీరకాయలో నెయ్యి లాంటిది
- అగ్రవర్ణాలకు మాత్రమే కీలక పదవులు, ఛైర్మన్ పోస్టులు



- చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయకుండా అడ్డుకున్న వైసీపి
- బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు
- వైసీపికి 11 సీట్లతో ప్రజల తీర్పు స్పష్టం

2లో

# నా మీద ద్వేషం ఉంటే.. నాపై చూపండి

- నేను ఇల్లు, ఆఫీసులోనే ఉంటా.. ప్రభుత్వం మీది కాబట్టి ఏమైనా చేసుకోండి
- కరూర్ ఘటన జరగడం వెనుక మాకు ఏదో అనుమానం కలుగుతోంది
- త్వరలోనే కరూర్ ప్రాంతానికి వచ్చి వారిని పరామర్శిస్తా
- స్వీయ వీడియో సందేశాన్ని విడుదల చేసిన టీవీకే పార్టీ చీఫ్ విజయ్

2లో



# టాలీవుడ్ ప్రముఖులతో సీపీ భేటీ

- పైరసీ ముఠాలు ఎలా పనిచేస్తాయో సినీ ప్రముఖులకు వివరించిన సీపీ
- హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్ బయట రావడం తెలుసుకుని ఆశ్చర్యపోయిన హీరోలు
- ఐబొమ్మ నిర్వాహకులకు పోలీస్ కమీషనర్ హెచ్చరిక


సైబర్ క్రైమ్ పోలీసులు తాజాగా సినిమాల పైరసీకి పాల్పడే పెద్ద గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ముఠా సభ్యులు.. తెలుగు సినిమాలను మాత్రమే కాక.. ఇతర భాషల చిత్రాలను కూడా పైరసీ చేసి.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.

2లో



# సూర్యప్రభపై బద్రి నారాయణుడిగా దర్శనం

- గోవిందా నామస్మరణతో మారుమోగిన మాడవీధులు
- భక్తజన బృందాలు కోలాటాల నడుమ కోలాహలంగా స్వామివారి వాహన సేవ
- రాత్రి శ్రీవారు చంద్రప్రభ వాహనసేవపై దర్శనమిచ్చిన మలయప్ప
- బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు వైభవంగా స్వామివారి రథోత్సవం



2లో

# సూర్యప్రభపై బద్రి నారాయణుడిగా దర్శనం



మొదటి పేజీ తరువాయి



తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 7వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయించే సూర్యుడిలా ప్రకాశిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తిరుమాడ వీధుల్లోకి తరలివచ్చారు. గోవిందా నామస్మరణతో మాడవీధులు మారుమోగాయి. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీవారికి ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి శ్రీవారు చంద్రప్రభ వాహనసేవపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల కారణంగా తిరుమలలో భక్త జన సందోహం కొనసాగుతోంది.

**సూర్యప్రభ వాహనం - ఆయురారోగ్యప్రాప్తి :**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనేది భక్తుల నమ్మకం. ఈ వాహన సేవలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేడు శ్రీవారి రథోత్సవం :**

బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 గంటలకు స్వామివారి రథోత్సవం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ నిర్వహిస్తారు. గురువారం ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయి.

# నా మీద ద్వేషం ఉంటే.. నాపై చూపండి

మొదటి పేజీ తరువాయి

ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ చీఫ్ విజయ్ నిర్వహించిన ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో 41 మంది అభిమానులు, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. కరూర్ విషాదంపై విజయ్ భావోద్వేగంగా స్పందించారు. "నా జీవితంలో ఇంత బాధాకరమైన పరిస్థితిని నేను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ముక్కలైంది," అని ఆయన కన్నీటితో కూడిన సందేశాన్ని పంపారు.

**విజయ్ స్వీయ వీడియో విడుదల**

ఇప్పుడు మరోసారి విజయ్ స్వీయ వీడియో ద్వారా బయటికి వచ్చారు. జరిగిన ఘటన గురించి.. ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానాల గురించి.. తాను ఎదుర్కొంటున్న ఒత్తిడి గురించి విజయ్ కీలక విషయాలను వెల్లడించారు. "నాపై తమిళ ప్రజలు చూపించే ప్రేమ గొప్పగా ఉంటుంది. ఆ ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. అందువల్లే నేను చేస్తున్న యాత్రలో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తుంటారు. ఆ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గను. ఆ ఆలోచన నా మనసులో స్థిరంగా ఉంటుంది. అందువల్లే రాజకీయపరమైన అంశాలను కూడా పక్కనపెట్టి.. ప్రజలకు భద్రతాపరంగా మెరుగ్గా ఉండే ప్రాంతాలను మాత్రమే మేము యాత్రకు ఎంచుకున్నాం. చనిపోయిన వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. త్వరలోనే కరూర్ ప్రాంతానికి వచ్చి వారిని పరామర్శిస్తానని విజయ్ వ్యాఖ్యానించారు.

**ముఖ్యమంత్రి కి సవాల్**

విజయ్ తన స్వీయ వీడియోలో ముఖ్యమంత్రి స్టాలిన్ కు నేరుగా సవాల్ చేశారు." సీఎం గారు మీకు నా మీద వ్యక్తిగత ద్వేషం ఉంటే ప్రతికారం తీర్చుకోండి. ఇంకా ఏదైనా సమస్య ఉంటే నాపై దానిని చూపించండి. అంతే తప్ప నా సహచరులను టచ్ చేయొద్దు. నేను ఇల్లు లేదా ఆఫీసులోనే ఉంటాను. ప్రభుత్వం మీది కాబట్టి ఏమైనా చేసుకోండి. నాకు కేటాయించిన స్థలంలోనే కేవలం లైట్ కింద మాట్లాడాను. అది నా తప్పు ఎలా అవుతుంది. నా పార్టీ నిర్వాహకులు, ఇతర సభ్యులు, సోషల్ మీడియాను పర్యవేక్షించే వ్యక్తులపై పోలీసులు ఎఫ్ఐఆర్లు నమోదు చేసి అరెస్టులు చేయడం సరికాదని" విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

**నేను కూడా చాలా బాధపడ్డాను**

నేను కూడా ఆ సమయంలో బాధపడ్డాను. కన్నీరు పెట్టాను. ఒకవేళ నేను గనుక అక్కడే ఉండి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది.. అందువల్లే నేను అక్కడి నుంచి మౌనంగా వెళ్లాల్సి వచ్చింది. నేను దాదాపు 5 జిల్లాలలో ప్రచారం చేశాను. ఏ జిల్లాలో కూడా ఇలాంటి ఘటన జరగలేదు. కానీ ఇక్కడ మాత్రమే ఎలా జరిగింది. అలా జరగడం వెనుక మాకు ఏదో అనుమానం కలుగుతోంది.. ప్రజలంతా చూస్తున్నారు.. జరిగిన దానిని గమనిస్తున్నారు.. కరూర్ ప్రజలతో నేను నిజాలు మాట్లాడినప్పుడు.. వాటిని వెల్లడించడానికి ముందుకు వచ్చినప్పుడు.. దేవుడే నాకు శక్తి ఇచ్చినట్టు అనిపిస్తోంది. అన్ని నిజాలు త్వరలోనే బయటికి వస్తాయని విజయ్ పేర్కొన్నారు.

# భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి

2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుందని, ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటామని సీఎం తెలిపారు. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోందని, పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలో 500 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశిస్తే, అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నామన్నారు. సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్



ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టామని, తద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తామని వివరించారు.



తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నామని, అడ్వాన్స్‌డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తామని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని, అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడంలో తమకు ట్రాక్ రికార్డు ఉందని, ఐటీ రంగంతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చామని గుర్తు చేశారు. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్‌కు పూర్వోదయ నిధులివ్వండి

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం, ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్,



జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్‌మెంట్కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు.

అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# పెట్టుబడులు పెట్టండి



మొదటి పేజీ తరువాయి

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు పొంగూరు నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని అక్కడి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని మంత్రులు తెలిపారు. సమర్థ నాయకత్వంతో కేవలం 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని వారు వెల్లడించారు. నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని దక్షిణ కొరియా ఇన్వెస్టర్లను కోరుతున్నారు.

మంగళవారం ఉదయం సియోల్‌లో కియా కార్ల పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రులు, కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కియా సంస్థ గ్లోబల్ ఆపరేషన్స్ డివిజన్, స్ట్రాటజిక్ బిజినెస్ ప్లానింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌తో చర్చించారు. ఇప్పటికే అనంతపురంలో కియా యూనిట్ నుంచి కార్ల ఉత్పత్తిలో ముందంజలో ఉందని, గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, యూనిట్ల విస్తరణపై చర్చ జరిగింది. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. విశాఖలో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.

మధ్యాహ్నం సియోల్‌లో లొట్టే (%ాశీవ%) సంస్థ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. లొట్టే కార్పొరేషన్ కార్పొరేట్ డెవలప్‌మెంట్ టీమ్ హెడ్, గ్లోబల్ స్ట్రాటజీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్‌తో పాటు ఇతర ప్రతినిధులతో మంత్రులు, అధికారులు సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టిన లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే వారికోసం ఎలాంటి ఆలస్యం లేకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు, ప్రత్యేకంగా అధికారుల కమిటీతో వంద రోజుల్లో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకున్న విధానాన్ని లొట్టే కార్పొరేషన్ ప్రతినిధులకు వివరించారు. సుస్థిరమైన నాయకత్వంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని, విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని మంత్రులు కోరారు.

సియోల్ పర్యటనలో మంత్రులతో పాటు దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిషికాంత్ సింగ్, ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్య, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ గోయల్, ఏపీఈడీబీ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి న్యాయపోరాటం చేస్తాం

**- హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి హాజరై మాట్లాడారు "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాకపోవడం, వృత్తిపరమైన సమస్యలు కొనసాగుతుండటం విచారకరం. ఈ సమస్యలు పరిష్కరించడానికి నేను ఒక న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా ఎల్లప్పుడూ సపోర్టుగా ఉంటాను. అవసరమైతే న్యాయపోరాటం చేస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా బింగి స్వామి మాట్లాడుతూ %-% "నర్రి స్వామి హైకోర్టులో అనేక కేసులు వాదిస్తూ, ఒకే సమయంలో సామాజిక ఉద్యమాల్లో చురుకుగా ఉంటూ, న్యాయవాదుల రక్షణ చట్టాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అందుకే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరఫున శాలువాతో సన్మానం చేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శ్రీకాంత్, మహేష్, ఎల్లంరాజు, సామాజిక చైతన్యత నాయకులు కొల్ల మహేష్, వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఈసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష నోట్ పుస్తకాలు విరాళం

మొదటి పేజీ తరువాయి




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పథకానికి సహకారంగా హైదరాబాద్‌కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఈ సంస్థ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను విరాళంగా అందించింది. వీటి విలువ సుమారు రూ.40 లక్షలు ఉంటుందని అంచనా.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేయనున్నారు. ఈ విరాళం పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నోట్ పుస్తకాలు ఉన్న ట్రక్‌ను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) బీద రవిచంద్ర యాదవ్, కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) కేఎల్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ కే.ప్రీతమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ విరాళం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కేఎల్ఎస్ఆర్ సంస్థ అందించిన ఈ సహకారాన్ని అభినందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

# బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు

మొదటి పేజీ తరువాయి

బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు అని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతి బీరకాయలో నెయ్యి ఎలా ఉంటుందో అన్నదే వైసీపీ వ్యవహార శైలిలా ఉందని కొలిచారు. "నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ" అని చెప్పుకునే వర్గాలపై జగన్ చూపే ప్రేమ కూడా అదే రకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

ఒక బీసీ నాయకుడు చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయాల్సి ఉన్నా వైసీపీ అడ్డుకొని ఉండటం బీసీల పట్ల వారి ప్రేమ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుందని అన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వంలోని అన్ని ముఖ్య పదవులన్నీ, చైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల పదవులు ఏకపక్షంగా అగ్రవర్ణాలకు, వారి సొంత సామాజిక వర్గానికి మాత్రమే ఇచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాలను మర్చిపోలేదని, చంద్రయ్య కుటుంబానికి ఒక మంచి పరిష్కారం రావాలనే సందర్భంలో ఎందుకు అడ్డుకుంటుందో వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, వారి సామాజిక గౌరవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు పరిశీలించాలన్నారు. వైన్ షాప్స్, మద్యం దుకాణాల్లో గౌడ కులస్తులకు కోసం 10 శాతం రిజర్వేషన్లు కల్పించి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది, గౌడ సోదరుల ఆర్థిక స్థితిని బలోపేతానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక సహాయం పెంచడం, గౌరవ వేతనాల్ని పెంచడం, హ్యాండ్లూమ్‌కి విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు సంవత్సరానికి ఆర్థిక సహాయం వంటి అనేక సంక్షేమ చర్యలు చేపట్టిందని, ఇవన్నీ బలహీన వర్గాల సంక్షేమానికి తీసుకొచ్చిన సూచనలేనని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు ఉద్యోగాల పెంపు, డిఎస్సీ మాదిరిగా 16,500 మందిని నియమించడం, పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్లలో వేలాది ఉద్యోగాల కల్పన వంటివి చేపట్టామని గుర్తుచేశారు.

చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలన్నప్పుడు ఎందుకు ఆపేస్తున్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ స్థాయిలో పలుమార్లు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం సమకూర్చిన విషయాలను గుర్తు చేశారు, అదే తత్వాన్ని ఇక్కడ కూడా పాటించాలన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల వేలాది మంది రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో జరిగిన దాడులు, బలహీన వర్గాలపై అవమానాల సంఘటనలు ప్రజలు చూడలేదా, అన్నీ గమనించారు కాబట్టే వైసీపీకి అంతకుముందు ఎన్నికల్లో 151 సీట్ల అత్యధిక మెజార్టీతో ప్రజలే 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నాయకులు గ్రహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలను రక్షించేందుకు, శిక్ష విధించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# కొమురవెల్లి నుండి కొండపోచమ్మ , హైదరాబాద్ రూట్ లో బస్సులు నడపాలి


**- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్**



**గాయత్రి వార్తలు:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో నుండి కొమురవెల్లి నుండి కొండపోచమ్మ నుండి వయా జగదేవదేపూర్, ఈసీఐఎల్ వరకు బస్సులు నడపాలి. మరియు కొమురవెల్లి నుండి కొండపోచమ్మ నుండి మునిగడప వయా తిమ్మాపూర్ రాయవరం కొడకండ్ల నుండి ప్రజ్ఞాపూర్ నుండి హైదరాబాద్ కు రెండు రూట్లో బస్సులు నడపాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్ మంగళవారం రోజున గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో కంట్రోలర్ రామచందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్ మాట్లాడుతూ కొమురవెల్లి నుండి కొండపోచమ్మ రెండు ముఖ్యమైన దేవస్థానాలు కాబట్టి ఈ రూట్లో బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం చేయాలని కోరారు. డిపో కంట్రోలర్ రామచందర్ మాట్లాడుతూ వారం రోజులలో ఈ రూట్లు పరిశీలించి బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పొట్నోల్ల దాసు నాయకులు సంపత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర యువ నాయుకులు





**- బొంగునూరి కిషోర్ రెడ్డి**

**గాయత్రి వార్తలు:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోదేవి శరన్నవరాత్రుల సందర్భంగా శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో దుర్గ కమిటీ వారు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటూ అష్టైశ్వర్యాలు పొందాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కావాలి గణేష్ ,నరసింహ రెడ్డి, ప్రేమ్ మండపాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థి ఊడుగుల ఐలేష్ యాదవ్..

**గాయత్రి వార్తలు:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పెద్ద ముప్పారం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జనరల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న బీసీ సామాజికవేత్త,జర్నలిస్ట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ మీ ముందుకు రాబోతున్నారు. పెద్ద ముప్పారం చరిత్రలో కొత్త పుంతలు తొక్కుతూ, యువకులు, మేధావులు, విద్యావంతులతో పాటు గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని పెద్ద ముప్పారం గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఐలేష్ యాదవ్ నాయకత్వాన్ని బలపరిచి, నేటి, భవిష్యత్తు యువతరాలకు ఆదర్శంగా నిలుస్తూ రాజకీయాలు ఏ ఒక్కరి సొత్తు కాదు అని, రాజకీయంగా సామాజికంగా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు కాబట్టి అటువంటి పల్లెల్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే గ్రామంలో ఉన్నటువంటి విద్యావంతులైన యువకులు రాజకీయాల్లోకి రావాలని,యువతకి గ్రామంలోని మేధావులు, విద్యావంతులు,యువకులు అన్ని వర్గాల సామాజిక ప్రజలు



అండగా నిలవాలని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవబోతున్నాయని, అటువంటి మహా యజ్ఞంలో ముందుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న యువకులకి గ్రామ ప్రజలందరూ అండగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అతి పెద్ద మేజర్ గ్రామపంచాయతీ పెద్ద ముప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండబోతున్న ఐలేష్ యాదవ్ కి మద్దతుగా నిలవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.


# సరస్వతి దేవిఅలంకారం లో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత

**- ఉభయ దాతలు గా కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నతటవర్తి రమేష్ దంపతులు**





**గాయత్రి వార్తలు:** నెల్లూరు జిల్లా....కావలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంనందు శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శనివారం రోజున వాసవి అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మంగళవారం రోజున ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ దంపతులు ప్రత్యేకంగా కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకుకుంకుమార్చన, మహా మంగళ హారతి, సంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఉభయదాత తటవర్తి నిఆలయ కమిటీ సభ్యులుఆలయ మర్యాదులు తో శాలువలు కప్పి సత్కరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. తటవర్తి కుంకుమ పూజ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారికి 50,116/-ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఉభయదాత గా ప్రసాద వినియెగం కూడా సొంత నిదులుతో అందజేశారు




# దేవి శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**గాయత్రి వార్తలు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దేవీ శరన్నవరాత్రుల వేడుకలో కమిటీ ఆహ్వానం మేరకు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ వారి మెచ్చాని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, పాశం ప్రసాద్, శేషాద్రి, కండవల్లి రాజు, సతీష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి న్యాయపోరాటం చేస్తాం

**- హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**



**గాయత్రి వార్తలు:** గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి హాజరై మాట్లాడారు "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాకపోవడం, వృత్తిపరమైన సమస్యలు కొనసాగుతుండటం విచారకరం. ఈ సమస్యలు పరిష్కరించడానికి నేను ఒక న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా ఎల్లప్పుడూ సపోర్టుగా ఉంటాను. అవసరమైతే న్యాయపోరాటం చేస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా బింగి స్వామి మాట్లాడుతూ %-% "నర్రి స్వామి హైకోర్టులో అనేక కేసులు వాదిస్తూ, ఒకే సమయంలో సామాజిక ఉద్యమాల్లో చురుకుగా ఉంటూ, న్యాయవాదుల రక్షణ చట్టాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అందుకే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరఫున శాలువాతో సన్మానం చేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శ్రీకాంత్, మహేష్, ఎల్లంరాజు, సామాజిక చైతన్యత నాయకులు కొల్ల మహేష్, వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఈసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ని దర్శించుకున్న వగ్గేల పూజ



**గాయత్రి వార్తలు:** మండల కేంద్రంలోని నూతన శివాలయంలో, అదేవిధంగా మాధరం గ్రామాలలో అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం రోజున దేవినవరాత్రులు సందర్భంగా దుర్గాదేవి ని దర్శించుకోవడం జరిగింది. అనంతరం అక్క చెల్లలతో కలిసి బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి కొమరయ్య,పుష్పాల చంద్రరావు, కొండవీటి రాజారావు,పుష్పాల సాయి,వేముల సతీష్,తొలేం మల్లేశ్ మాజీ సర్పంచ్, హనుమంతరావు,కంపాటి సొందు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో బతుకమ్మ సంబరాల వేడుకలో పాల్గొన్న : ఎమ్మెల్యే జారే



**గాయత్రి వార్తలు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దసరా వేడుకలను పురస్కరించుకుని సోమవారం రాత్రి దమ్మపేట మండలంలోని గండుగులపల్లి, మొండివర్రె, పార్కలగండి, అంకంపాలెం, జగ్గారం, బాలరాజుగూడెం, ఆర్లపెంట గ్రామ పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ పూజలు చేసి గ్రామస్థులతో పాటు ఆటపాటల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# దేవి శరన్నవరాత్రుల వేడుకలో పాల్గొని దమ్మపేట మండల కేంద్రంలో పర్యటించిన : ఎమ్మెల్యే జారే

**గాయత్రి వార్తలు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దేవీశరన్నవరాత్రులలో భాగంగా నిర్వహిస్తున్న వేడుకలలో ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అనంతరం విద్యుత్ శాఖలో లైన్మేన్ గా విధులు నిర్వహిస్తున్న కుందెన రామ్ కుమార్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా చింతా రాజేంద్ర నియామకం

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు: (రిపోర్టర్ - మునిరత్నం)**

శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన చింత రాజేంద్రన్ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అలాగే ప్రజా సమస్యలకు నిత్యం పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, కప్పల మురళి, వీరేంద్ర, కిరణ్, నాగరాజ్, డేనియల్, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య,బాల గురవయ్య,ఆనంద్,అంకయ్య,పూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# దర్శకురాలిని అన్‌ఫాలో చేసిన దీపికా పదుకొణె!

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరు గత కొన్ని రోజులుగా వార్తల్లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆమె పేరు సోషల్ మీడియాలో వినిపిస్తోంది. దీనికి కారణం బాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు రావడమే.ఇటీవల ఫరాఖాన్ నటి వర్కింగ్ అవర్స్‌పై ఫన్నీగా కామెంట్ చేసిన విషయం తెలిసిందే. ఓ షోలో పాల్గొన్న దర్శకురాలు దీపికాను ఉద్దేశిస్తూ.. 'ఆమె ఇప్పుడు పనిచేసేదే 8 గంటలు.. ఇక ఈ షోకు ఎలా వస్తారు. ఆమెకు అంత టైం ఎక్కడ ఉంటుంది' అన్నారు. ఫరాఖాన్ సరదాగా అన్న ఈ మాటలు బాలీవుడ్‌లో చర్చకు దారితీశాయి. దీంతో నటి ఆమెను అన్‌ఫాలో చేసినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై దర్శకులు స్పందించారు. తాము మొదటినుంచి ఒకరినొకరం ఫాలో చేసుకోవడం లేదని తెలిపారు. 'హ్యాపీ న్యూ ఇయర్ సమయంలో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నాం. మేం ఒకరికి ఒకరం పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోం. ఎందుకంటే దీపికకు అలాంటివి నచ్చవు" అని స్పష్టతనిచ్చారు.వీరిద్దరూ కలిసి గతంలో కొన్ని సినిమాలకు వర్క్ చేశారు. 'ఓం శాంతి ఓం', 'హ్యాపీ న్యూ ఇయర్' సినిమాలకు ఫరాఖాన్ దర్శకత్వం వహించగా దీపిక ప్రధాన పాత్రలో నటించారు. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అప్పటినుంచి వీరి స్నేహం కొనసాగుతోంది.

# కర్ణాటకలో 'ఓజీ'కి ఆటంకాలు.. స్పందించిన పవన్ కల్యాణ్






కన్నడ సినిమా 'కాంతార చాప్టర్ 1' టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. ఈ చిత్ర టికెట్ ధరల పెంపుపై చర్చ జరిగినట్టు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. తాను హీరోగా నటించిన 'ఓజీ' సినిమాకి కర్ణాటకలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుగు సినీ వర్గాలు పవన్ దృష్టికి తీసుకొచ్చాయి. ఈ సినిమా పోస్టర్లు, బ్యానర్లు తొలగించే చర్యలకు దిగుతున్నారని తెలిపాయి. దీనిపై పవన్ స్పందించారు.

"కర్ణాటకలో పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అక్కడి చిత్రాలకు ఇక్కడ ప్రోత్సాహం ఇవ్వడం ఆపొద్దు. మంచి మనసుతో, జాతీయ భావనలతో ఆలోచనలు చేయాలి. కన్నడ కంఠీరవ డా.రాజ్ కుమార్ నుంచి కిచ్చా సుదీప్, ఉపేంద్ర, శివరాజ్ కుమార్, రిషబ్ శెట్టి వరకూ అందరినీ తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. సోదరభావంతో ఉన్నాం. మన సినిమాకు వ్యాపారపరంగా ఎదురవుతున్న ఇబ్బందులపై రెండు భాషల ఫిల్మ్ ఛాంబర్స్ చర్చించుకోవాలి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతా. కర్ణాటకలో ఎదురైన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని 'కాంతార చాప్టర్ 1'కి ఆటంకాలు కల్పించొద్దు" అని కోరారు.'కాంతార చాప్టర్ 1' టికెట్ ధరల పెంపు విషయంలో తెలుగు సినిమా పరిశ్రమ వర్గాల నుంచి కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తెలుగు సినిమాను కర్ణాటకలో విడుదల చేసే క్రమంలో పలు ఆటంకాలు ఎదురవుతున్నాయని, మన చిత్రాలకు టికెట్ ధరల పెంపు విషయంలో అక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండటం లేదని పేర్కొన్నాయి. తెలుగు సినిమా పోస్టర్లు, బ్యానర్లు తొలగించే చర్యలకు పాల్పడుతున్నా.. కన్నడ సినీ పరిశ్రమ నుంచి స్పందన రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయి. 'ఆర్ఆర్ఆర్', 'గేమ్ ఛేంజర్', 'హరిహర వీరమల్లు', 'ఓజీ' సహా అక్కడ తెలుగు చిత్రాలను ఎదురైన ఆటంకాలను పలువురు ప్రస్తావించారు. అక్కడ తెలుగు సినిమాకు టికెట్ ధరల విషయంలో హైకోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. 'కాంతార చాప్టర్ 1' సహా కన్నడ చిత్రాలకు టికెట్ ధర పెంపుపై ముందుకు వెళ్లే విషయంలో పునరాలోచన చేయాలని సినీ వర్గాలు కోరాయి. దీనిపై పవన్ స్పందిస్తూ జాతీయ భావనతో సినిమాలను చూడాలని.. ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దని సూచించారు. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి నటించిన చిత్రమే 'కాంతార 1'. అక్టోబరు 2న విడుదల కానుంది.



# రెండేళ్లలో దర్శకత్వం

'సావరియా'చిత్రంతో 2007లో బాలీవుడ్ సినీ పరిశ్రమలో తన కెరీర్‌ను ప్రారంభించారు నటుడు రణ్‌బీర్ కపూర్. 'రాక్‌స్టార్', 'బర్ఫీ', 'సంజూ', 'బ్రహ్మాస్త్ర' లాంటి అనేక విభిన్నమైన చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాడు. తాజాగా రణ్‌బీర్ దర్శకత్వం చేయాలని ఉంది అంటూ తన ఆలోచనల్ని అభిమానులతో పంచుకున్నాడు. ఇటీవలే 43వ పుట్టిన రోజును చేసుకున్న రణ్‌బీర్ ఇన్‌స్టా ఖాతా 'ఆర్బ్' వేదికగా లైవ్ సెషన్‌లో అభిమానులతో ముచ్చటించాడు. దర్శకుడు ఆర్‌కే అని అభిమాని వేసిన ప్రశ్నకు స్పందిస్తూ.."నేను ఓ చిత్రానికి దర్శకత్వం వహించాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ మధ్యే రచనకు సంబంధించిన వర్క్‌షాప్‌ని కూడా ప్రారంభించాను. రెండు ఆలోచనలతో నన్ను నేను ప్రేరేపించుకోవడానికి ఈ ప్రయత్నం మొదలుపెట్టాను. కానీ రాబోయే రెండు సంవత్సరాలలో అవి కచ్చితంగా కార్యరూపందాల్చి నేను చేసే ప్రాజెక్టులలో భాగం అవుతాయి"అని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలోనే రణ్‌బీర్ 'యానిమల్' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'యానిమల్ పార్క్' సినిమా చిత్రీకరణ 2027లో ప్రారంభమవుతుందని వెల్లడించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా రూపొందించనున్న ఈ సినిమా చాలా క్రేజీ చిత్రమని తెలిపారు.

# ఇది అనామ దేవుడి శాపం



ఆషికా రంగనాథ్, ఎస్ఎస్ దుశ్యంత్ ప్రధాన పాత్రధారులుగా సింపుల్ సుని తెరకెక్కించిన చిత్రం 'గత వైభవ'. దీపక్ తిమ్మప్ప, సుని సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా నవంబరు 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. "నువ్వు ఏ జన్మలో పుట్టినను నీకు గాంధర్వ సంగమం కలగదు. ఇది అనామ దేవుడి శాపం" అనే డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తి రేకెత్తించేలా సాగింది. ఈ ప్రచార చిత్రాన్ని బట్టి.. ఇది చరిత్ర, పురాణాలతో ముడిపడిన ఫాంటసీ డ్రామాగా ముస్తాబైనట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: జూదా సాంధి, ఛాయాగ్రహణం: విలియమ్ జె డేవిడ్.

# పెళ్లి తర్వాత కొత్త చిత్రం?

గతేడాది కథానాయకుడు నాగచైతన్యతో వైవాహిక బంధంలోకి అడుగు పెట్టి కొత్త జీవితాన్ని ప్రారంభించారు నటి శోభిత. కానీ, ఆ తర్వాత తన నుంచి సినిమాల పరంగా ఏ కొత్త కబురు వినిపించలేదు. అయితే ఇప్పుడామె తదుపరి చిత్రం గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ తమిళ దర్శకుడు పా.రంజిత్ రూపొందిస్తున్న 'వెట్టువమ్'లో ఆర్య, వీఆర్ దినేశ్‌లతో కలిసి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇదొక విభిన్నమైన ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. శోభిత ఇందులో యాక్షన్ కోణంలో సాగే శక్తిమంతమైన పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో తెరపైకి రానుంది. 'తంగలాన్' లాంటి విజయం తర్వాత పా.రంజిత్ నుంచి రానున్న సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొని ఉన్నాయి.



# పూర్తిగా కోలుకున్న మమ్ముట్టి.. షూటింగ్‌పై అప్‌డేట్ ఇచ్చిన డైరెక్టర్

మలయాళ అగ్ర కథానాయకుడు మమ్ముట్టి పూర్తిగా కోలుకున్నారు. తిరిగి షూటింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని 'పేట్రియాట్' దర్శకుడు వెల్లడించారు. ఆయన కోలుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇన్ని నెలలుగా ఆయన విరామం తీసుకున్నప్పటికీ సినిమా షూటింగ్‌పై ప్రభావం పడలేదన్నారు. మహేశ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తోన్న 'పేట్రియాట్'లో మమ్ముట్టి, మోహన్‌లాల్, ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యాక మమ్ముట్టి ఆరోగ్య సమస్య కారణంగా కొన్ని రోజులు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకున్నారు. తాజాగా ఆయన హెల్త్‌పై దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు. "అక్టోబర్ 1 నుంచి ఆయన సెట్స్‌లోకి రానున్నారు. మా ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. ఆయన రెస్ట్ తీసుకుంటూ కూడా సినిమా గురించే ఆలోచించేవారు. నేను ప్రతిరోజూ షూటింగ్ అప్‌డేట్ ఇచ్చాను. ఆయన లోకేషన్‌లో లేకపోయినప్పటికీ షూటింగ్‌లో పాల్గొంటూనే ఉన్నారు" అని చెప్పారు.ఈ ఏడాది జూన్‌లో ఆయన అనారోగ్యానికి గురయ్యారంటూ వార్తలు వచ్చాయి. దీంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆయా కథనాలను ఆయన టీమ్ కొట్టి పారేసింది. దీనిపై ఆయన స్నేహితుడు క్లారిటీ ఇచ్చారు. ఆరోగ్యం బాగా లేదన్నమాట వాస్తవమే కానీ.. అది చాలా చిన్న సమస్య అన్నారు.

# మరో ప్రేమ కథలో 'సైయారా' హీరో?





రొమాంటిక్ డ్రామాగా మోహిత్ సూరి తెరకెక్కించిన 'సైయారా' చిత్రంతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు నటుడు అహాన్ పాండే. తొలి చిత్రంలోనే సినీప్రియుల్ని మెప్పించే నటనతో ఆకట్టుకుని బాలీవుడ్ పరిశ్రమలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు అహాన్. తాజాగా ఆయన మరో రొమాంటిక్ యాక్షన్ చిత్రానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. "అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహించనున్న యాక్షన్ రొమాంటిక్ చిత్రంలో అహాన్ పాండే నటించనున్నారు. 'సైయారా' సినిమాలో ఆయన నటించిన భావోద్వేగ సన్నివేశాలు అలీని బాగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది. ఇంకా పేరు ఖరారు చేయని ఈ సినిమాలో అహాన్ తొలి చిత్ర నటనకు పూర్తి భిన్నమైన కోణాన్ని ఆవిష్కరించి.. ప్రేమ, యాక్షన్‌లను మిళితం చేసి ఓ కొత్త నాటకీయ ప్రపంచాన్ని సృష్టించనున్నారు. అహాన్ పాత్రని కొత్త లుక్‌లో ఆవిష్కరించడానికి చిత్రనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దానికోసం లుక్ టెస్ట్‌లు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ సినిమా చిత్రీకరణ వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్నారు"అని చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం.